జాతీయ దిన పత్రిక
# తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..
https://tholivelugu.com/
హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 33 11-2-2026 వెల: రూ.2/- పేజీలు: 06

విలేకరులు కావలెను
తొలివెలుగు
www.epaper.tholivelugu.com
Contacts
తెలంగాణ
94911 34365
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.

## తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులు.. కేంద్రం నుంచి కీలక ప్రకటన

- బీసీ రిజర్వేషన్ల బిల్లులపై ప్రశ్నించిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్
- శాసన సభ కార్యదర్శి నుంచి రెండు బిల్లులు వచ్చినట్లు కేంద్రం వెల్లడి
- ప్రస్తుతం అవి పరిశీలనలో ఉన్నాయన్న కేంద్రమంత్రి



2లో



## నేడే మున్సి'పోల్'

- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరగనున్న ఎన్నికలు
- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
- 52.17 లక్షల మంది ఓటర్లు.. 2,981 వార్డులు, 12,944 అభ్యర్థులు
- 8,191 పోలింగ్ కేంద్రాలు.. 100% కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
- ఫిర్యాదుల స్వీకరణకు 9240021456 టోల్ ఫ్రీ నంబర్
- పోలింగ్ ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు నేడు సెలవు

హైదరాబాద్: రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు బుధవారం జరగనున్న ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పర్యిధిలోని 8,191 పోలింగ్ కేంద్రాల్లో 52.17 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది. 2,981 వార్డులు, డివిజన్లకు గాను 12,944 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు సీపీఐ, సీపీఎం, ఆప్, ఎంఐఎం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తదితర పార్టీలు, స్వతంత్రులు బరిలో నిలిచారు. కాగా మున్సిపాలిటీల్లో 12 మంది కౌన్సిలర్లు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఇద్దరు కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మక్తల్ మున్సిపాలిటీలోని ఆరో వార్డు బీజేపీ అభ్యర్థి ఎరుకల మహాదేవప్ప మరణంతో అక్కడ ఎన్నిక వాయిదా పడింది.

- మిగతా 2వ పేజీలో

## ఏపీకి మరో వందేభారత్...

- ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీ రైల్వే ప్రాజెక్టులపై సమగ్ర వినతిపత్రం అందజేత
- బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైలును తిరుపతితో కలపాలని విజ్ఞప్తి
- దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించాలని కోరిక
- విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వందేభారత్ ఏర్పాటుకు వినతి



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో రైల్వే వ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే లక్ష్యంతో పలు కీలక ప్రాజెక్టులు, కొత్త సర్వీసులు, మౌలిక వసతుల కల్పనపై ఆయనతో చర్చించారు. ఈ మేరకు సమగ్రమైన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. విజయవాడ–బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వెళ్లేలా వందేభారత్ రైలును కేటాయించాలని కోరారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై, చెన్నై–బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్లను ఏపీని తాకుతూ ప్రకటించడంపై చంద్రబాబు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే సమయంలో, బెంగళూరు–చెన్నై హైస్పీడ్ రైలు మార్గాన్ని ప్రఖ్యాత

- మిగతా 2వ పేజీలో

## నేటినుంచి ఏపి బడ్జెట్ సమావేశాలు

- అధికారులతో స్పీకర్ అయ్యన్న సమీక్ష
- 14 బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థికమంత్రి




2లో



## నా పేరును మార్చడానికి మీరెవరు?

- రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఆగ్రహం
- మా తల్లి పెట్టిన పేరును మార్చి పిలువడమేమిటని ఆగ్రహం
- అవసరమైతే రేవంత్ ఖాన్‌గా మార్చుకోవాలని ఎద్దేవా
- అన్ని స్థానాల్లో మజ్లిస్ పార్టీ ఎందుకు పోటీ చేయడం లేదని నిలదీత

2లో



## కార్యకర్తలు ధైర్యంగా ఉండండి..

- బీజేపీ నాయకత్వం మీకు అండగా ఉంది: బండి సంజయ్
- గిరిజన బిడ్డ ఎరుకల మహాదేవప్ప ఆత్మహత్య
- ఆత్మహత్యపై స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

## కడప జిల్లాలో టూరిస్టు బస్సు బోల్తా ..
## తప్పిన పెనుప్రమాదం

- జమ్మలమడుగు - కన్యతీర్థం ప్రధాన రహదారిపై ఘటన
- స్టీరింగ్ పని చేయకపోవడంతో టూరిస్ట్ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా కొట్టిన వైనం
- తొమ్మిది మంది భక్తులకు గాయాలు



కడప జిల్లాలో పెనుప్రమాదం తప్పింది. 40 మంది భక్తులతో వెళుతున్న టూరిస్టు బస్సు జమ్మలమడుగు - కన్యతీర్థం ప్రధాన రహదారిపై ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో తొమ్మిది మంది భక్తులు గాయపడ్డారు.



మిగతా 2లో

## స్పీకర్‌ను తొలగించాలి

- ఓం బిర్లాపై విపక్షాల అవిశ్వాస తీర్మానం
- ఆయన ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు
- లోక్‌సభ సెక్రెటరీ జనరల్‌కు నోటీసు
- 118 మంది విపక్ష ఎంపీల సంతకం
- సంతకం చేయని టీఎంసీ ఎంపీలు
- మార్చి 9న సభ ముందుకు తీర్మానం?

2లో

## జైల్లో అంబటిని పరామర్శించిన ఉండవల్లి అరుణ్ కుమార్.

- 1989 నుంచి అంబటి తనకు తెలుసన్న ఉండవల్లి అరుణ్ కుమార్
- తిట్టిన వాళ్లను జైలుకి పంపిస్తూ, కొట్టిన వాళ్లకు స్టేషన్ బెయిల్ ఇస్తున్నారని విమర్శ
- చంద్రబాబు కొత్త ఒరవడిని ప్రారంభించారన్న ఉండవల్లి

2లో



తొలివెలుగు
జాతీయ దిన పత్రిక
మన భాష.. మన పత్రిక..



## నా పేరును మార్చడానికి మీరెవరు?

మా తల్లి పెట్టిన పేరును మార్చి పిలవడానికి మీరెవరంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాను ఎవరికో దత్తపుత్రుడినని, కల్వకుంట్ల కిషన్ రావు అని పేరు మార్చుకోవాలని ముఖ్యమంత్రి విమర్శలు చేయడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పేరు మార్చి పిలవడం సరికాదని అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య ఏమైనా ఉంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలోకి లాగవద్దని సూచించారు. అంతగా అవసరమైతే మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోవచ్చని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. కానీ మా తల్లి పెట్టిన పేరును మార్చడానికి మీరెవరని ప్రశ్నించారు. వ్యక్తిగత విమర్శలు సరికాదని హితవు పలికారు. మజ్లిస్ పార్టీతో కలిసి ముందుకు సాగినన్ని రోజులు మేం నిలదీస్తూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో మజ్లిస్ పార్టీ ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్‌ను అరెస్టు చేయాలంటూ మాకు చెప్పడమేమిటని ప్రశ్నించారు. కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరెస్టు చేస్తే ఎవరూ అడ్డురాకుండా తాను చూసుకుంటానని అన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? లేక కిషన్ రెడ్డిదా? తెలంగాణ ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంకలు ఒక్కసారైనా కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడారా అని ప్రశ్నించారు. బీజేపీ ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీతో కలవలేదని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయని గుర్తు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను రెండేళ్లు పూర్తయినా అమలు చేయలేదని విమర్శించారు. మక్తల్ బీజేపీ అభ్యర్థి మహాదేవప్ప మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు.

## జైల్లో అంబటిని పరామర్శించిన ఉండవల్లి అరుణ్ కుమార్.

రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబును మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కలిశారు. ఉండవల్లితో పాటు మాజీ మంత్రి కన్నబాబు కూడా అంబటితో ములాఖత్ అయ్యారు. అనంతరం మీడియాతో ఉండవల్లి మాట్లాడుతూ... అంబటి రాంబాబు 1989లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పని చేసినప్పటి నుంచి తనకు పరిచయమని చెప్పారు. ఆ వ్యక్తిగత పరిచయంతోనే అంబటిని కలిసేందుకు ములాఖత్ కు వచ్చానని తెలిపారు. రాజకీయాల్లో చంద్రబాబు కొత్త ఒరవడిని ప్రారంభించారని... తిట్టిన వాళ్లని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపిస్తూ, కొట్టిన వాళ్లకు స్టేషన్ బెయిల్ ఇస్తున్నారని అన్నారు. ఈ రకమైన సంప్రదాయం మంచిది కాదని చెప్పారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై ఉండవల్లి మాట్లాడుతూ... తిరుమల నెయ్యిలో కొవ్వు పదార్థాలు చాలా తక్కువని సిట్ నివేదికలో ఉందని, చాలా తక్కువ అంటే లేనట్టేనని.. కానీ, చంద్రబాబు పదేపదే జంతువుల కొవ్వు అని మాట్లాడుతున్నారని విమర్శించారు. టాయిలెట్స్ కడిగే లిక్విడ్ కూడా ఉందని అంటున్నారని... పవిత్రమైన తిరుమల లడ్డూ గురించి అలా ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. బీజేపీ వాళ్లు కూడా చంద్రబాబులా మాట్లాడటం లేదని... ఈ విషయంపై చంద్రబాబు పునరాలోచించుకోవాలని సూచించారు.

## కడప జిల్లాలో టూరిస్టు బస్సు బోల్తా ..

తప్పిన పెనుప్రమాదంవివరాల్లోకి వెళితే..అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నుంచి ప్రైవేటు బస్సులో 40 మంది భక్తులు జమ్మలమడుగు మండలం కన్యతీర్థం దర్శనానికి వెళ్లారు. మధ్యాహ్నం భోజనం అనంతరం అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని ఆలూరు రంగనాయకుల కోనకు బయలుదేరారు. ఈ క్రమంలో కొత్తగుంటపల్లె సమీపంలోని మలుపు వద్ద బస్సు స్టీరింగ్ అకస్మాత్తుగా పనిచేయకపోవడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రైల్వేకోడూరుకు చెందిన తొమ్మిది మంది భక్తులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో ప్రాణపాయం తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

## అస్సాంలో 2.43 లక్షల ఓట్ల తొలగింపు

గౌహతి: అస్సాంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తయింది. తుది ఓటర్ల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రచురించింది. 2.43 లక్షల ఓటర్ల పేర్లను ముసాయిదా జాబితా నుంచి తొలగించారు. తుది జాబితాలో 2.49 కోట్ల మంది ఓటర్లకు స్థానం కల్పించారు. ముసాయిదా జాబితాతో పోలిస్తే 0.97 శాతం ఓటర్లు తగ్గిపోయినట్లు అస్సాం చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈఓ) ఒక ప్రకటనలో వెల్లడించారు. తుది జాబితాలో 1.25 కోట్ల మంది పురుషులు, 1.24 కోట్ల మంది మహిళలున్నారు. గత ఏడాది డిసెంబర్ 27న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 2.52 కోట్ల మంది ఓటర్లు ఉండగా, తుది జాబితాలో 2.49 కోట్ల మంది ఉన్నారు. అస్సాంలో మరికొన్ని నెలల్లో తాజా జాబితా ఆధారంగానే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అర్హుల పేర్లు గల్లంతైతే దరఖాస్తు చేసుకోవచ్చని ఈసీ సూచించింది.

## తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులు.. కేంద్రం నుంచి కీలక ప్రకటన

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులు పరిశీలనలో ఉన్నాయని లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం తెలిపింది. తెలంగాణలో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. దీనితో కేంద్ర మంత్రి బీఎల్ వర్మ వివరణ ఇచ్చారు. రెండు బీసీ బిల్లులు రాష్ట్రపతి ఆమోదం కోసం వచ్చాయని, అవి పరిశీలనలో ఉన్నాయని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ పెంపునకు సంబంధించి తెలంగాణ శాసనసభ కార్యదర్శి నుంచి రెండు బిల్లులు రాష్ట్రపతి ఆమోదానికి వచ్చాయని తెలిపారు. ఈ బిల్లులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం తెలిసిందే.

# ఏపీకి మరో వందేభారత్...

(మొదటి పేజీ తరువాయి)

పుణ్యక్షేత్రమైన తిరుపతికి అనుసంధానం చేయాలని ప్రత్యేకంగా కోరారు. విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుంచే ప్రారంభించేలా తక్షణమే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే సరకు రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్‌పీటీ పోర్టుకు అరటిపండ్ల ఎగుమతికి వీలుగా, 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లను కేటాయించాలని కోరారు. అలాగే ఉత్తర–దక్షిణ భారతాలను కలిపే ఇటార్సీ–విజయవాడ ప్రత్యేక సరకు రవాణా కారిడార్‌కు, ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్–చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటుకు సహకరించాలని ప్రతిపాదించారు. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు కొత్త రైల్వే మార్గాల ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. హైదరాబాద్–శ్రీశైలం–మార్కాపురం మధ్య కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయడం ద్వారా శ్రీశైలం మహాక్షేత్రానికి భక్తులు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ–బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వందేభారత్ సర్వీసును నడపాలని చంద్రబాబు కోరారు. విశాఖ–విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ–కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి–చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కుప్పంలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వడంతో పాటు, అక్కడ రైలు బోగీల నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని కూడా రైల్వే మంత్రిని కోరారు. సీఎం వినతులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

ఢిల్లీలో చంద్రబాబు ఫుల్ బిజీ!

సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోరుతూ ఆయన తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డీ కుమారస్వామితో వేర్వేరుగా భేటీ అయ్యారు. మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమైన చంద్రబాబు, రాష్ట్రంలో అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల పురోగతిని ఆయనకు వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, వ్యర్థాల నిర్వహణకు (వేస్ట్ మేనేజ్‌మెంట్) ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రాన్ని 'జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్'గా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 కింద రూ. 276 కోట్ల అంచనా వ్యయంతో ఈ కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించామని, ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ. 105 కోట్లను వెంటనే మంజూరు చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.కేంద్ర ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డీ కుమారస్వామితోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, వైజాగ్ స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్) తిరిగి లాభాల బాట పట్టడంపై



కేంద్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం అందించిన ఆర్థిక చేయూత, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మద్దతు, అలాగే స్టీల్ ప్లాంట్ కార్మికులు, ఉద్యోగుల అవిరళ కృషితోనే ఇది సాధ్యమైందని కుమారస్వామికి వివరించారు.

## నేటినుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

అమరావతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11న బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10: 30కి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగించనున్నారు. సుమారు గంటసేపు స్పీచ్ ఉండే అవకాశం ఉంది. తరవాత 11: 30 గంటలకి బీఏసీ సమావేశం జరగనుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించి ప్రధానంగా చర్చిస్తారు. 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఇక, ఈ నెల 14వ తేదీన 2026–27కి సంబంధించిన బ్జడెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టనున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వరుస సమావేశాలు నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిర్వహించే ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలపై స్పీకర్ అయ్యన్న సమీక్ష చేశారు. సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, సభ్యుల ప్రశ్నలు, వాటికి సమాధానాలపై సమీక్షించారు. డీజీపీ సహా పోలీస్ ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్న కీలక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలకు కల్పించే భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

## నేడే మున్సి 'పోల్'

(మొదటి పేజీ తరువాయి)


బుధవారం పోలింగ్ నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామగ్రితో సహా మంగళవారం సాయంత్రానికే తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. 123 పురపాలక సంఘాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులతో తరలివెళ్లారు. సాయంత్రం పోలింగ్ ముగిసిన తర్వాత అధికారుల పర్యవేక్షణలో బ్యాలెట్ బాక్సులను ముందే ఎంపిక చేసిన 137 స్ట్రాంగ్ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు తొలిసారిగా అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేశారు. తద్వారా పోలింగ్ కేంద్రాల లోపలా, వెలుపలా పోలింగ్ ప్రక్రియను అధికారులు పర్యవేక్షించనున్నారు. డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిఘాను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరిస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం రూపొందించిన 'టీ పోల్ మొబైల్ ఆండ్రాయిడ్ యాప్'లో ఓటర్లు తమ ఫోటో ఓటరు గుర్తింపు కార్డు నంబరు (ఎపిక్) సహాయంతో ఓటరు స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడంతో పాటు పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకోవచ్చు. టీ పోల్ యాప్‌తో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లోని ఓటర్ పోర్టల్ నుంచి కూడా ఓటరు స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పోలింగ్ ప్రక్రియపై ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణ కోసం ఎన్నికల సంఘం టోల్ ఫ్రీ నంబరు 9240021456ను ఏర్పాటు చేసింది. కాగా ఈ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రైవేటు వ్యాపార, వాణిజ్య సంస్థలు, పరిశ్రమల్లో పనిచేసే వారికి వేతనంతో కూడిన సెలవు వర్తింప చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## కార్యకర్తలకు బీజేపీ అండగా ఉంది

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, గిరిజన బిడ్డ ఎరుకల మహాదేవప్ప ఆత్మహత్య చేసుకొవడం తీవ్ర కలకలంగా మారింది. మాఫియా రాజకీయాలు, అహంకార ధోరణి తట్టుకోలేకే మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మహత్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పందించారు. మహాదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని, మహాదేవప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మహాదేవప్పది ఆత్మహత్య కాదు కాంగ్రెస్ చేసిన హత్య అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. 'ఓటమి భయంతోనే బెదిరింపులు, అరాచకాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని రాళ్లతో కొట్టే పరిస్థితి రాబోతోంది. మా సహనాన్ని పిరికితనంగా భావిస్తారా?. ఎన్నికల తరువాత కాంగ్రెస్‌పై యుద్ధం చేయబోతున్నాం. బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులొచ్చాయి. బీజేపీ కార్యకర్తలారా.. ధైర్యంగా ఉండండి, నాయకత్వం మీకు అండగా ఉంది. మహాదేవప్ప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు బయలుదేరారు. మహాదేవప్ప ఆత్మహత్యకు కారకులైన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలి. నిష్పాక్షికంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# స్పీకర్‌ను తొలగించాలి

న్యూఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు విపక్షాలు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. బిర్లాను స్పీకర్ పదవి నుంచి తొలగించాలని కోరుతూ ఆయనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామంటూ కాంగ్రెస్ పార్టీ మంగళవారం నోటీసిచ్చింది. రాజ్యాంగంలోని 94సి ఆర్టికల్ కింద లోక్‌సభ సెక్రెటరీ జనరల్ ఉత్పల్‌కుమార్ సింగ్‌కు దాన్ని అందజేసింది. "సభా వ్యవహారాల నిర్వహణలో ఓం బిర్లా పూర్తిగా ఏకపక్షంగా, విపక్షాల పట్ల వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. తద్వారా స్పీకర్ వంటి రాజ్యాంగబద్ధ పదవిని దుర్వినియోగం చేస్తున్నారు"అని ఆరోపించింది. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉప నేత గౌరవ్ గొగోయ్, ఆ పార్టీ చీఫ్ విప్ కె.సురేశ్, విప్ మొహ్మద్ జావెద్ విపక్షాల తరఫున మంగళవారం మధ్యాహ్నం సెక్రెటరీ జనరల్‌కు నోటీసు అందజేశారు. ఓం బిర్లాను లోక్‌సభ స్పీకర్ పదవి నుంచి తొలగించాలంటూ తీర్మానం ప్రవేశపెట్టేందుకు నోటీసిస్తున్నట్టు అందులో పేర్కొన్నారు. "సభలో పలుమార్లు విపక్ష సభ్యులను మాట్లాడేందుకు స్పీకర్ అనుమతించలేదు. ఫిబ్రవరి 2న రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై విపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రసంగాన్ని పూర్తి కూడా చేయనివ్వలేదు. స్పీకర్ వివక్షాపూరిత ధోరణికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. విపక్ష నేతను సభలో అసలు మాట్లాడనివ్వనే లేదు. ఫిబ్రవరి 4న ఒక బీజేపీ ఎంపీ మాజీ ప్రధానులపై అత్యంత అభ్యంతరకరంగా మాటల దాడి చేసేందుకు స్పీకర్ అనుమతించారు. పైగా అలా చేసినందుకు ఆయనను కనీసం ఒక్కసారైనా మందలించలేదు. ఇలాంటి ప్రవర్తనను అలవాటుగా మార్చుకున్న సదరు సభ్యునిపై తక్షణం చర్యలు తీసుకోవాలని మేం పదేపదే విజ్ఞప్తి చేసినా స్పీకర్ పట్టించుకోలేదు"అని నోటీసులో ఎంపీలు ఆరోపించారు. పలువురు కాంగ్రెస్ సభ్యులు సభలో ప్రధాని నరేంద్ర మోదీ స్థానం వద్దకు వెళ్లి 'అనూహ్య చర్య'కు దిగాలని భావించినట్టు కచ్చితమైన సమాచారం తన వద్ద ఉందని స్పీకర్ చేసిన ప్రకటనను కూడా వారు ప్రస్తావించారు. "స్పీకర్ చేసిన ఈ ఆరోపణలు పూర్తి నిరాధారం. అంతేగాక కాంగ్రెస్ ఎంపీల పరువుప్రతిష్టలకు భంగం కలిగించేలా ఉన్నాయి. పార్లమెంటరీ పద్ధతులను, నియమ నిబంధనలను పరిరక్షించాల్సిన స్పీకరే ఇలాంటి నిరాధారణ ఆరోపణలు చేసేందుకు నిండు సభను వాడుకోవడం దారుణం. ఇది



రాజ్యాంగబద్ధ పదవిని పూర్తిగా దుర్వినియోగం చేయడమే. ప్రజా సమస్యలపై గళమెత్తకుండా విపక్ష సభ్యులను స్పీకర్ పలుమార్లు అడ్డుకున్నారు"అంటూ నోటీసులో పేర్కొన్నారు. ఎనిమిది మంది విపక్ష ఎంపీలను ఏకపక్ష సస్పెండ్ చేయడం తదితరాలను కూడా అవిశ్వాస తీర్మానానికి కారణాలుగా వారు పేర్కొన్నారు. ఈ తీర్మానం మార్చి 9న సభ ముందుకు వచ్చే అవకాశమున్నట్టు లోక్‌సభ వర్గాలు పేర్కొన్నాయి.

తొలివెలుగు
జాతీయ దిన పత్రిక
మన భాష.. మన పత్రిక..



## మహిళల జీవనోపాధికి బీసీ రుణాలు 20వ వార్డు అభివృద్ధే లక్ష్యం

- మంత్రి ఉత్తమ్ కృషితో నిరంతర సంక్షేమం
- కాంగ్రెస్ అభ్యర్థి దొంతగాని శ్రీనివాస్ గౌడ్



**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** మహిళల జీవనోపాధి, మెరుగుపడేలా బీసీ రుణాలు అందించే దిశగా కృషి చేస్తానని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు అభ్యర్థి దొంతగాని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా 20వ వార్డును అభివృద్ధి చేస్తానని, అవసరమైతే తన సొంత ఖర్చులతోనే ప్రజలకు మినరల్ వాటర్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందించే బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. సీపీఎం, సీపీఐ పార్టీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో నియోజకవర్గంలో నిరంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అధికారం లేకపోయినా ప్రజల వెంట ఉండి పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన వ్యక్తిని తానేనని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజల సంపూర్ణ దీవెనలతో హస్తం గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఇప్పటివరకు తన స్వంత ప్రయత్నాలతో పాటు మంత్రి సహకారంతో విద్య, వైద్య, తాగునీటి మౌలిక సదుపాయాల విషయంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచానని తెలిపారు. 20వ వార్డులో అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే రామస్వామి గుట్ట వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించి గృహప్రవేశాలు చేయించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు మంత్రి ఉత్తమ్ సహకారంతో స్థలాలు ఇప్పించేలా అవసరమైతే ప్రభుత్వ భూములు కొనుగోలు చేసి పంపిణీ చేస్తానని వెల్లడించారు. హుజూర్‌నగర్ పట్టణంలోనే 20వ వార్డును సుందరీకరణ చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఇప్పటికే కాలనీ పక్కనే రింగ్‌రోడ్డు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరించానని, వీధి దీపాలు, ఎల్‌ఈడి లైట్లు వంటి అనేక కార్యక్రమాలను తన సొంత ఖర్చులతో చేపట్టినట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో పార్టీలకు అతీతంగా ముందుకు సాగే వ్యక్తిగా దొంతగాని శ్రీనివాస్ గౌడ్‌ను పలువురు ప్రశంసించారు. అభివృద్ధి చేసే వ్యక్తులకు పట్టం కట్టి ఓటును సద్వినియోగం చేసుకోవాలని, అనాలోచితంగా ఓటును వృథా చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## మంత్రి ఉత్తమ్ కృషితో 21వ వార్డులో నిరంతర అభివృద్ధి

- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తా
- కాంగ్రెస్ అభ్యర్థి తన్నీరు మల్లికార్జున్ రావు



**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నిరంతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ 21వ వార్డు అభ్యర్థి తన్నీరు మల్లికార్జున్ రావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 21వ వార్డును చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. సీపీఎం, సీపీఐ పార్టీల మద్దతుతో బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థిగా, అధికారం లేకపోయినా ప్రజల వెంట ఉండి పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన వ్యక్తిని తానేనని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు తమ సంపూర్ణ దీవెనలతో హస్తం గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇప్పటికే తన స్వంత ప్రయత్నాలతో పాటు మంత్రి సహకారంతో విద్య, వైద్య, తాగునీటి మౌలిక సదుపాయాల విషయంలో గణనీయమైన కృషి చేశానని తెలిపారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచానని గుర్తు చేశారు. 21వ వార్డులో అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే రామస్వామి గుట్ట వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించి గృహప్రవేశాలు చేయించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు మంత్రి ఉత్తమ్ సహకారంతో స్థలాలు అందించేలా, అవసరమైతే ప్రభుత్వ భూములు కొనుగోలు చేసి ఇండ్ల స్థలాలు కేటాయించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలోనే 21వ వార్డును సుందరీకరణతో కూడిన ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. అభివృద్ధి చేసే వ్యక్తులకు పట్టం కట్టి ఓటును సద్వినియోగం చేసుకోవాలని, అనాలోచితంగా ఓటును వృథా చేయకుండా అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని తన్నీరు మల్లికార్జున్ రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## అల్లాపురం సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

- శ్రీశ్రీశ్రీ సరళ మైసమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ



**చౌటుప్పల్, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** రాచకొండ పరిధిలోని శ్రీశ్రీశ్రీ సరళ మైసమ్మ దేవస్థానం వ్యవహారాల్లో అనవసరంగా జోక్యం చేసుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడిన అల్లాపురం గ్రామ సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీశ్రీశ్రీ సరళ మైసమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ వరకాంతం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 9న ఓ దినపత్రికలో అల్లాపురం సర్పంచ్ లెటర్‌హెడ్‌పై శ్రీశ్రీశ్రీ సరళ మైసమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీకి సంబంధించి నూతన కమిటీ ఏర్పాటు చేసి, చైర్మన్‌తో పాటు సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రచురితమైందని తెలిపారు. శ్రీశ్రీశ్రీ సరళ మైసమ్మ అమ్మవారి దేవస్థానం రాచకొండ గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ల పరిధిలో ఉందని, సంబంధిత రెవెన్యూ రికార్డుల ప్రకారం ఈ దేవస్థానం అల్లాపురం గ్రామ పంచాయతీ పరిపాలనా పరిధిలోకి రాదని కమిటీ స్పష్టం చేసింది. ఈ దేవస్థానం భక్తుల విరాళాల ఆధారంగా ఏర్పాటై, గత 15 సంవత్సరాలుగా శ్రీశ్రీశ్రీ సరళ మైసమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిరంతరంగా నిర్వహించబడుతోందని పేర్కొన్నారు. అల్లాపురం గ్రామ పంచాయతీకి ఈ దేవస్థానంపై ఎలాంటి పరిపాలనా లేదా నిర్వహణాధికారం లేదని, రాచకొండ రెవెన్యూలో ఉన్న దేవాలయానికి సంబంధించి కమిటీ ఏర్పాటు, రద్దు లేదా పునఃవ్యవస్థీకరణ చేయడానికి అల్లాపురం సర్పంచ్‌కు పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చట్టబద్ధ అధికారం లేదని కమిటీ సభ్యులు తెలిపారు. అధికార పరిధి లేని అంశంలో అధికారిక లెటర్‌హెడ్ ఉపయోగించి జోక్యం చేయడం అధికార దుర్వినియోగంగా పరిగణించాల్సి ఉంటుందని, ఇది మతపరమైన పరిపాలనలో అనవసర జోక్యానికి దారితీస్తుందని వారు పేర్కొన్నారు. ఈ విధమైన అనధికార చర్యల వల్ల భక్తుల్లో అయోమయం, విభేదాలు తలెత్తే ప్రమాదంతో పాటు దేవస్థానం ఆస్తులు, విరాళాలు, నిర్వహణపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇప్పటికే అల్లాపురం గ్రామ సర్పంచ్‌కు వ్రాతపూర్వకంగా అభ్యంతరం తెలియజేసినప్పటికీ పరిస్థితి మారకపోవడంతోనే ఈ ఫిర్యాదు చేస్తున్నామని కమిటీ తెలిపింది. ఈ వ్యవహారంపై సర్పంచ్‌పై పాలనా పరమైన తక్షణ విచారణ చేపట్టాలని, భవిష్యత్తులో దేవస్థానం వ్యవహారాల్లో జోక్యం చేయకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లయితే నిబంధనల ప్రకారం తగిన శిక్షా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్‌లకు కూడా వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ సరళ మైసమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అర్ధ వెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కొలను శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సామ అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యాల నర్సిరెడ్డి, కొలను మాధవరెడ్డి, కోశాధికారి కొలను నరేందర్ రెడ్డి, రాసాల శ్రీకాంత్, ప్రచార కార్యదర్శి సామ సుదర్శన్ రెడ్డి, ముత్యాల సుదర్శన్ రెడ్డి, ఫకీరు శ్రీకాంత్ రెడ్డి, బొడ్డు గాలయ్య తదితరులు పాల్గొన్నారు.








## మున్సిపల్ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలి

- పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ
- ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**చౌటుప్పల్, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న జరగనున్న పోలింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం చౌటుప్పల్, పోచంపల్లిలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను, భోజన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను స్వయంగా పరిశీలించి తగిన సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, లైటింగ్, లంచ్, డిన్నర్ వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందిని బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామాగ్రితో పాటు ఎస్కార్ట్ వాహనాలతో సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు సక్రమంగా ఉన్నాయా లేదా సరిచూసుకుని సిబ్బందికి అందజేయాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా జరగాలనే లక్ష్యంతో జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే పరిశీలించి జాగ్రత్తగా తీసుకెళ్లాలని సూచించారు. రేపు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. సోమవారం రాత్రికే పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లు కూడా ఉదయమే పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలని ఆకాంక్షించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ తీరును నిశితంగా పరిశీలించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో వి.శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ వీరబాయి, మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి, మండల విద్యాధికారి గురువారావు, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి ఇఎల్‌వి ఫౌండేషన్ చేయూత

- 30వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత

**చౌటుప్పల్, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** పేద ప్రజలకు చేయూత అందించడమే ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఇఎల్‌వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తెలిపారు. గట్టుప్పల్ గ్రామానికి చెందిన కమ్మం యాదయ్య పక్షవాతంతో బాధపడుతూ గత నెల రోజులుగా కోమాలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం ఆయన కుటుంబాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకొని, ఇఎల్‌వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన డైరెక్టర్ అశోక్, ఇలాంటి కష్ట సమయంలో ఫౌండేషన్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సమాజంలోని పేద, నిరుపేద కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, బాధితులు పాల్గొన్నారు.

## 'ప్రజా బాట'లో విద్యుత్ పనుల మెరుగు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** చౌటుప్పల్ పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా బాట' కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంగళవారం స్థానిక పైలాన్ పార్క్ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పేరుకుపోయిన పిచ్చిమొక్కలను సిబ్బంది తొలగించారు. ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాలను శుభ్రం చేసి, ఫ్యూజులను సరిచేయడం ద్వారా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్ ఏఈ రాజుల సతీష్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ విద్యుత్ ఏఈ రాజుల సతీష్, ఫోర్‌మెన్ బి. సోమన్నతో పాటు లైన్‌మెన్లు బి. నాగరాజు, పోరండ్ల తిరుమలయ్య, జల్లపెల్లి శ్రీనివాస్, గుమ్మల్ల బిక్షపతి పాల్గొన్నారు. అలాగే అసిస్టెంట్ లైన్‌మెన్లు కరెంటుతో నరసింహ, నోముల జైపాల్ రెడ్డి, ఎం. రాజు తదితరులు పాల్గొని పనులను సమర్థవంతంగా పూర్తి చేశారు.



# 19వ వార్డులో హస్తం హవాడ ప్రజాబలమే కాంగ్రెస్ అభ్యర్థి ఆయుధం

- అభివృద్ధి చేసే అభ్యర్థికే మా మద్దతు అంటున్న ఓటర్లు

**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** హుజూర్‌నగర్ మున్సిపాలిటీ ఎన్నికల వేళ 19వ వార్డు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చుట్టూ ఏర్పడిన ప్రజా మద్దతు, వార్డులో 'హస్తం' హవా స్పష్టంగా కనిపిస్తోంది. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని వార్డు ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. “కాంగ్రెస్ ఖాతాలో మరో గెలుపు ఖాయం” అన్న చర్చ వార్డులోని ప్రతి గల్లీలో వినిపిస్తోంది.



### ప్రజల మనిషిగా గుర్తింపు

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కేవలం పార్టీ గుర్తుతోనే కాకుండా, తన వ్యక్తిగత సేవా గుణంతో ప్రజల మనసు గెలుచుకున్నారని స్థానికులు చెబుతున్నారు. డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలు, తాగునీటి ఎద్దడి వంటి మౌలిక సమస్యలపై తక్షణ స్పందన, కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడిన తీరు అతనికి ప్రధాన బలంగా మారిందని ఓటర్లు అభిప్రాయపడుతున్నారు. “సమస్య వచ్చినప్పుడు అందుబాటులో ఉండే నాయకుడే మాకు కావాలి” అని పలువురు ఓటర్లు స్పష్టం చేస్తున్నారు.

### కుట్రలను తిప్పికొడుతున్న ఓటర్లు

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపును అడ్డుకునేందుకు ప్రత్యర్థులు పలు ఎత్తుగడలు వేస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ముఖ్యంగా స్వతంత్ర అభ్యర్థిని రంగంలోకి దించి ఓట్లను చీల్చే ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ ప్రయత్నాలకు ఓటర్లు గట్టి సమాధానం ఇస్తున్నారని సమాచారం. “మేము కులాన్ని చూడండ గుణాన్ని చూస్తాం. అభివృద్ధి చేసే నాయకుడికే మా ఓటు” అంటూ ఓటర్లు స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నారు.

### అభివృద్ధికే ప్రజల తీర్పు

“కష్టకాలంలో ఆదుకున్న వారికే మా మద్దతు. కుల రాజకీయాలు వార్డు అభివృద్ధిని కుంటుపరుస్తాయి” అని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థి ద్వారా ఎదురవుతున్న సవాళ్లను దాటుకుని, 19వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రజాబలం ముందు కుల సమీకరణాలు పని చేయవని, ఈ ఎన్నికల ఫలితాలే స్పష్టంగా నిరూపించబోతున్నాయని స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.



# సాంబశివుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- తెలంగాణ అమరవీరుల చరిత్రను ప్రభుత్వం నిక్షిప్తం చేయాలి
- లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన జాజుల శ్రీనివాస్ గౌడ్

**వలిగొండ, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** తెలంగాణ ప్రాంత భూమి విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి పోరాడిన అమరవీరుల జీవిత చరిత్రలను రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ తరాలకు అందించే విధంగా నిక్షిప్తం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ పోరాటయోధులు కోనపురి సాంబశివుడు, రాములు ల తల్లి లక్ష్మమ్మ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం దాసిరెడ్డిగూడెంలో లక్ష్మమ్మ చిత్రపటానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ ఉద్యమ నేతలతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డ ఉద్యమాలకు ఊటచెరువు లాంటిదని, అణచివేతకు గురైన ప్రజల హక్కుల కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల ఆశయాలను భవిష్యత్ తరాలు తప్పక గుర్తుంచుకోవాలని అన్నారు. భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి సమసమాజం కోసం పోరాడుతూ అసువులు బాసిన వీరులు ప్రతి పల్లె నుంచే ఉద్భవించారని, పోరాటాల గడ్డగా తెలంగాణ నిలిచిందని పేర్కొన్నారు. అటువంటి నిరూపమాన త్యాగాల ఫలితమే నేటి స్వరాష్ట్ర తెలంగాణ అని అన్నారు. సమాజం కోసం తన ఇద్దరు బిడ్డలను అంకితం చేసిన తల్లి లక్ష్మమ్మ చిరస్మరణీయురాలని కొనియాడారు. వేలాదిమంది అమరవీరులకు జన్మనిచ్చిన తల్లులు తెలంగాణ నలుమూలలా ఉన్నారని, అందులో దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ ప్రత్యేక గౌరవానికి అర్హురాలని తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివుడు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన ఉద్యమ వీరుల చరిత్రను లిఖితపూర్వకంగా భవిష్యత్ తరాలకు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు నానంచర్ల రమేష్, నారి మల్లేష్, జాజుల భాస్కర్, నరసింహ, జ్యోతి, శంకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ విద్యార్థులకు 'స్వర్ణ'యోగం

- సైన్స్ ఒలింపియాడ్‌లో అత్యుత్తమ ప్రతిభ..
- యాజమాన్యం అభినందన
- పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ రెడ్డి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** జాతీయ స్థాయి సైన్స్ ఒలింపియాడ్ పోటీల్లో చౌటుప్పల్ పట్టణానికి చెందిన గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో సత్తా చాటారు. ఎస్ఓఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్‌లో పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ బండి వీణ అనిల్ రెడ్డి, డైరెక్టర్ సాదుపల్లి లక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా బోధన కొనసాగిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం పాఠశాలకే కాకుండా చౌటుప్పల్ ప్రాంతానికే గర్వకారణమని వారు పేర్కొన్నారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ముఖ్యమని పేర్కొంటూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.








# స్వర్ణగిరిలో ఘనంగా బ్రహ్మోత్సవాల వేడుకలు

- ఆళ్వార్ తిరునగరి ఎంబెరుమానర్ రంగ రామానుజ జీయర్ స్వామి హాజరు
- సూర్యప్రభ వాహనంపై ఊరేగిన స్వర్ణగిరిశుడు

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు రెండో రోజు అత్యంత వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా స్వర్ణగిరి క్షేత్రాన్ని దగదగా మెరిసే విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన ఉత్సవ కార్యక్రమాలు రాత్రి ఏకాంత సేవ వరకు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. మంగళవారం అన్యోన్య దాంపత్యం కోసం లక్ష్మీనారాయణ ఇష్టిహవనాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్వార్ తిరునగరి ఎంబెరుమానర్ జీయర్ మఠానికి చెందిన రంగ రామానుజ జీయర్ స్వామి దేవస్థానానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు, ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు జీయర్ స్వామికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రధాన ఆలయంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారికి విశేష పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుడు భక్తుల మధ్య ఘనంగా ఊరేగారు. స్వర్ణగిరి క్షేత్రంలో స్వామివారి దర్శనం కోసం వేలాదిగా భక్తులు తరలివచ్చి ఉత్సాహంగా దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 3,000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వర్ణగిరి క్షేత్రం భక్తి పరవశంతో నిండిపోయింది.







# రైతుకు అందని 'యూరియా'

- అన్నదాతపై టెక్నాలజీ 'ఉరి'యా?
- యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు.. ధర్నా

**వలిగొండ, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** వలిగొండ మండలంలో యూరియా కొరత రైతులను ఇబ్బందులకు గురి చేస్తోంది. పంట కీలక దశలో ఉన్న సమయంలో యూరియా అందక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫార్మర్ యాప్' విధానం కారణంగా క్షేత్రస్థాయిలో యూరియా పంపిణీ సజావుగా జరగడం లేదని రైతులు వాపోతున్నారు. ఫెర్టిలైజర్ దుకాణాల్లో యూరియా నిల్వలు ఉన్నప్పటికీ యాప్ ద్వారా బుకింగ్ తప్పనిసరి కావడంతో, స్మార్ట్‌ఫోన్ వినియోగం తెలియని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాప్‌లో స్టాక్ అప్‌డేట్ అయిన వెంటనే కొద్ది నిమిషాల్లోనే స్టాక్ ఖాళీ అవుతోందని రైతులు తెలిపారు. దీంతో ఉదయం నుంచి దుకాణాల చుట్టూ తిరిగినా యూరియా లభించక ఖాళీ చేతులతో ఇంటికి చేరాల్సి వస్తోందన్నారు.

### నడిరోడ్డుపై రైతుల ధర్నా

యూరియా అందకపోవడంపై ఆగ్రహంతో వలిగొండ మండల కేంద్రంలో రైతులు నడిరోడ్డుపై ధర్నా చేపట్టారు. ట్రాక్టర్లతో రోడ్డును అడ్డగించి నిరసన వ్యక్తం చేశారు. సకాలంలో యూరియా అందకపోతే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

### కౌలు రైతులకు అదనపు ఇబ్బందులు

కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని రైతు సంఘాల నేతలు తెలిపారు. భూమి సొంతం కాకపోవడంతో పట్టాదారు పాసుబుక్ ఆధారంగా జరిగే యాప్ బుకింగ్‌లో కౌలు రైతులకు అవకాశం లేకుండా పోతోందని పేర్కొన్నారు. చాలామంది కౌలు రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్ లేకపోవడం వల్ల ఇతరుల సహాయంపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. యూరియా పంపిణీ విధానాన్ని తక్షణమే సమీక్షించి, అన్ని వర్గాల రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

తొలివెలుగు
జాతీయ దిన పత్రిక
మన భాష.. మన పత్రిక..





# మున్సిపాలిటీ ఎన్నికకు పోలీ సు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

**ఆదిలాబాద్(తొలివెలుగు):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నిక లకు జిల్లా పోలీసు వ్యవస్థ పక డ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ తెలియజేశారు. జిల్లా కేంద్రం లో గల మున్సిపా లిటీ పరిధిలో 49 వార్డులలో ఎన్నికలు జరగనుండగా, అం దులో 14 రూట్లుగా విభజించి, 62 పోలింగ్ లొకేషన్స్, 216 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. అందులో భాగంగా జిల్లా వ్యా ప్తంగా 1000 మంది పోలీసు సి బ్బందితో పటిష్టమైన బందోబ స్తును ఏర్పాటు చేయడం జరి గింది అని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా ఎస్పీ స్వయంగా పట్టణంలోని పలు సమస్యా ఆత్మక ప్రాంతాలలో ఫ్లాగ్ మా ర్చ్ లు నిర్వహించి, ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించి నిర్భయంగా ఓటు హ క్కును వినియోగించు కోవాల ని, ప్రలోభాలకు గురి కాకూడ దని తెలిపారు. మంగళవారం నుండి పోలింగ్ స్టేషన్ ల పరిధి లో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుంద ని, ప్రజలు గుమ్మిగూడి ఉండ కుండా, గొడవలకు అల్లర్లకు దా రి తీయకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించు కొని, ఇళ్లకు చేరుకోవాలని తెలి పారు. ఇప్పటివరకు జిల్లాలో సమస్యలు సృష్టించేటటువంటి వారిని, ఎన్నికల్లో గొడవలు సృ ష్టించే వారిని 200 మందిని బైండోవర్ చేయడం జరిగింద న్నారు. ఎన్నికల నేపథ్యంలో జి ల్లా వ్యాప్తంగా 20 మంది వద్ద ఉన్న ఆయుధాలను సేఫ్ డిపా జిట్ చేయడం జరిగిందన్నారు. ఈ బందోబస్తు లో 53 మంది ఫారెస్ట్, టిజిఎస్పి, ఏసీబీ, జైళ్ల శాఖ, లీగల్ మెట్రాలజీ, ఎలక్ట్రి సిటీ, ఆర్టిసి, సిబ్బంది పాల్గొం టున్నట్లు తెలిపారు. మున్సి పాలిటీ ఎన్నికలలో 35 క్రిటిక ల్ పోలింగ్ లొకేషన్స్ ఉండగా అందులో ప్రత్యేకంగా 40 సీఐ ఎస్ఐ స్థాయి అధికారులచే స్టా టిక్ ఫోర్స్ తో, స్పెషల్ పార్టీ బ లగాలచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బం దోబస్తు ప్రక్రియలో పోలింగ్ స్టే షన్లో, 14 రూట్ మొబైల్స్ లో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకిం గ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావర ణంలో నిర్వహించేలా పటిష్ట మైన చర్యలు చేపట్టినట్లు తెలి పారు. ఈ బందోబస్తు లో ము గ్గురు అదనపు ఎస్పీలు, 3 డి ఎస్పీలు, 21 మంది సీఐలు, 48 ఎస్సై లతో, మహిళా సి బ్బంది, హోంగార్డ్స్, రిజర్వ్ సి బ్బంది, సాయుధ సిబ్బంది, స్పె షల్ పార్టీ బలగాలచే బందోబ స్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 10 వార్డులకు ఒక అదనపు ఎస్పి, డిఎస్పి స్థాయి అధికారులచే ప్రత్యేకంగా పర్య వేక్షణ కొనసాగుతుందని తెలి పారు.పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్ష న్) అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధన లు ఉంటాయని వాటిని పాటిం చాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలి పారు.పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధిం చిన వాటికి అనుమతులు ఉం డవని తెలిపారు. పోలింగ్ కేం ద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహక రించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి సా యంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అను మతి ఇస్తారని తెలిపారు. త మ వెంట ఓటర్ ఐడి కార్డుల ను, గుర్తింపు కార్డులను తెచ్చు కోవాలని,వాట్సాప్ లో సోషల్ మీడియా లో ఇతరులకు రెచ్చ గొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రచారాలు ముగిసి న సందర్భంలో బయట వ్యక్తు లు గ్రామాలలో ఉండరాదు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసుల కు తెలియజేయాలని, గొడవ లకు, అల్లర్లకు పాల్పడకూడ దు.ఎన్నికలు పూర్తయిన త ర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రో జులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలి.టపాకాయలు పేల్చరాదు.

# పోరాటాలకు సిద్ధం కండి

**మణుగూరు, (తొలివెలుగు):** స్వతంత్ర హక్కులు కోల్పోయిన ఏజెన్సీ ప్రాంత ఎస్సీలు పోరాటాలకు సిద్ధం కండని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి (జేఏసీ) వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం పీవీ కాలనీలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి (జేఏసీ) వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సి కులాలకు రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాడి హక్కుల సాధించి పెడితే ఇప్పుడిప్పుడే అభివృద్ధిలోకి వస్తున్న ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాజ్యాంగ పరమైన స్థానిక రిజర్వేషన్లు ఉద్యోగ, ఉపాధి, రాజకీయపరమైన అవకాశాలు లేకుండా ఈ ప్రభుత్వాలు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయన్నారు. తరతరాల నుంచి సాగు భూములను సాగు చేసుకుంటున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారికి ఎటువంటి హక్కులు లేకుండా అంధకారంలో నెట్టివేశారని బొమ్మెర శ్రీనివాస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను గిరిజనేతరులుగా అభియోగం మోపి అభివృద్ధికి దూరం చేయవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాలలో అభివృద్ధిలో వెనుకబడ్డది ముమ్మాటికి ఎస్సీ కులాలే అని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ కులాలను ప్రాంతాల పేరుతో అభివృద్ధిపై ఆంక్షలు విధించి ఉక్కు పాదం మోపుతున్నారని ఘాటుగా విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దృష్టిసారించి ఎస్టీల కంటే అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీ కులాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో స్వతంత్ర హక్కులు కోల్పోయిన ఎస్సీలంతా ప్రభుత్వంపై తిరుగుబాటు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. అంతేకాకుండా ఏజెన్సీలోని మండలాలలో విస్తృతంగా చైతన్య యాత్రలు గ్రామ గ్రామాన జరుపుతూ జిల్లాల వారీగా భారీ బహిరంగ సభలను విజయవంతం చేయడానికి ఎస్సీలంతా కంకణ బద్ధులై కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఇనుముల వెంకటేశ్వర్లు, సోంపల్లి తిరుపతి, బోడ ముత్తయ్య, బూర్గుల కృష్ణకర్, ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కాజిపేట కృష్ణ, ఎస్.కుమారస్వామి, జిల్లా నాయకులు వల్లెపాక నాగేశ్వరరావు, నైనారపు నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ నీలం పార్వతి, బొమ్మెర రాములు, జాడి కృష్ణ, కీసరి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలి

**ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి**



**చౌటుప్పల్, ఫిబ్రవరి 10 (తొలివెలుగు):** మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని సెన్ జాన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలీస్ అధికారులు, సిబ్బందితో ఏసీపీ సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో చట్టవ్యవస్థ పరిరక్షణే ప్రధాన లక్ష్యమని ఏసీపీ తెలిపారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని, ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా సాగేలా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేపడుతుందన్నారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజున సున్నిత ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అనుమానాస్పద వ్యక్తులు, గుంపులపై కఠిన నిఘా పెట్టాలని, అక్రమ మద్యం, నగదు, ఇతర ప్రలోభాలకు సంబంధించిన చర్యలను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారిలో విశ్వాసం కలిగించే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఏ చిన్న సంఘటన జరిగినా ఆలస్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఏసీపీ భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో సీఐ మన్మథ కుమార్, ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్, ఎస్ఐ యాదగిరి, ఎస్ఐ అజయ్ భార్గవ్, ఎస్ఐ ఉపేందర్ రెడ్డి, ఇతర ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# రెండు గంటల్లో చేదించిన ద దొంగ తనం కేసు, నిందితుడి అరెస్ట్

**ఆదిలాబాద్(తొలివెలుగు):** జైనథ్ మండలంలో జరిగిన ఇంటి దొంగతనం కేసును జైన థ్ పోలీసులు రెండు గంటల్లోనే చేదించి, దొంగిలించిన బంగా రు, వెండి ఆభరణాలను 100 శాతం తిరిగి స్వాధీనం చేసుకు న్నారు. ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపిన వివ రాల ప్రకారం, సాత్నాల మండ లం కెనాల్ మేడిగూడ గ్రామా నికి చెందిన నిందితుడు గుమ్మ డి రవీందర్ (32) కూలి పని చేస్తూ మద్యానికి బానిసై ఖర్చు ల కోసం డబ్బులు అవసరమై అదే గ్రామంలో నివసించే బర పటి వెంకటి ఇంటిని లక్ష్యంగా చేసుకొని దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైంది.ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో నిందితుడు ఇంటిలోకి చొరబడి బీరువా తాళం తీసి అందులో ఉన్న బంగారు, వెండి ఆభర ణాలను దొంగలించి తన ఇంటి వద్ద మట్టిలో దాచిపెట్టాడు. దొంగతనం విషయం వెలుగు లోకి రావడంతో వెంటనే జైనథ్ పోలీస్ స్టేషన్ లో 34/2026 అండర్ సెక్షన్ 331(3),305 బి ఎన్ఎస్ కింద కేసు నమోదు చే సి, వెంటనే రంగంలోకి దిగిన జై నథ్ పోలీసులు గ్రామంలో విచారణ చేపట్టి అనుమానాస్ప దంగా ప్రవర్తిస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిం చగా దొంగతనం చేసినట్లు వి చారణలో తేలిందని అన్నారు. అనంతరం అతని ఇంటి సమీ పంలో మట్టిలో దాచిన ఆభర ణాల డబ్బాను వెలికితీసి తిరి గి స్వాధీనం చేసుకున్నారు.

**స్వాధీనం చేసిన ఆభరణాల్లో**

బంగారు ఆభరణాలు సుమా రు 3½ తులాలు వెండి ఆభర ణాలు సుమారు 50 తులాలు రాగి వస్తువులు సుమారు 8 తులాలు మొత్తం దొంగలించిన వస్తువులు విలువ రూ 5,04,5 00/- ఈ దొంగతనం కేసును రెండు గంటల్లోనే చేదించి, దొం గిలించిన ఆస్తిని 100 శాతం రికవరీ చేసిన జైనథ్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ అభినందిం చారు. ప్రజల భద్రత కోసం ఇదే విధంగా అప్రమత్తంగా పని చే యాలని సూచించారు.ప్రజలు తమ ఇళ్లలో విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ఈ కేసును చేదించడంలో కీలకపాత్ర పోషించిన జైనథ్ సిఐజి శ్రావణ్‌ను మరియు సిబ్బందిని జిల్లా స్పీ ప్రత్యేకంగా అభినందించా రు.



# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**పాల్వంచ (తొలివెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నేడు నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 106 వార్డులు ఉండగా, 1,85,348 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఇందులో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 వార్డులు 1,34,775 మంది ఓటర్లు, అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు 16,850 మంది ఓటర్లు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు 33,723 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 90 పోలింగ్ లొకేషన్లలో 288 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 49 సున్నితమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టామని, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లు లేవని తెలిపారు. అయితే, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 4 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 345 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,036 మంది ఇతర పోలింగ్ అధికారులు (రిజర్వ్‌తో కలిపి) నియమించామని చెప్పారు. అదేవిధంగా 48 మంది రిటర్నింగ్ అధికారులు, 48 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని, కౌంటింగ్ సిబ్బందిని ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించినట్లు వెల్లడించారు.



# ఎన్నికల నేపథ్యంలో పట్టణం లో భారీ ఫ్లాగ్ మార్చ్

**ఆదిలాబాద్(తొలివెలుగు):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో ప్రజలు నిర్భయంగా, స్వే చ్ఛగా ఓటు హక్కును వినియో గించుకునేలా ఆదిలాబాద్ పట్ట ణంలోని బొక్కలగూడ, అబ్దు ల్లా చౌక్, ఖానాపూర్, అంబేద్క ర్ నగర్, ప్రాంతంలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వ ర్యంలో విస్తృత ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మా ర్చ్‌లో 100 మంది స్పెషల్ పార్టీ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొని ప్రధాన వీధుల్లో మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు అవగా హన కల్పించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ ఓటర్లు ఎలాంటి భయాం దోళనలకు గురికాకుండా నిర్భ యంగా ఓటు హక్కును విని యోగించుకోవాలని సూచించా రు. డబ్బు, మద్యం, బహుమ తులు వంటి ఎలాంటి ప్రలో భా లకు లొంగవద్దని, ప్రశాంత వా తావరణంలో ఎన్నికలను విజ యవంతం చేయడంలో పోలీ సులకు సహకరించాలని కోరా రు. అలాగే సోషల్ మీడియా వేదికలలో రెచ్చగొట్టే వ్యాఖ్య లు, అసత్య ప్రచారాలు చేయ రాదని హెచ్చరించారు. ఇలాం టి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీ సుకుంటామని తెలిపారు. ఎ న్నికల సందర్భంగా ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు స మాచారం అందించాలని ప్రజ లను కోరారు. ప్రశాంతమైన ఎ న్నికల నిర్వహణ కోసం జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భ ద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎ స్పీ తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక ఐపిఎస్, శిక్షణ ఐపి ఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎ ల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీ ల్ కుమార్, ఎం ప్రసాద్, ఎస్సై లు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# అనసూయ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్!?



ఒక్కసారిగా అనసూయ మళ్ళీ హాట్ టాపిక్ అయింది. అందుకు ప్రధాన కారణం ఓ వీడియో సాంగ్. ప్రభుదేవా, రాయ్ లక్ష్మీ, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వోల్ఫ్' మళ్లీ వార్తల్లో నిలిచింది. 2023 ఆగస్టులో టీజర్‌ను విడుదల చేసిన ఈ చిత్ర బృందం, ఇన్నాళ్ల విరామం తర్వాత తాజాగా ఓ కొత్త అప్డేట్ ఇచ్చింది. తాజాగా విడుదలైన "సాసా సాసా" అనే తమిళ లిరికల్ వీడియో సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ పాటలో ప్రభుదేవా తన సొగసైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకుంటూ కనిపిస్తారు. ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న హీరో జీవితంలో ముగ్గురు అందమైన యువతులు ఒక్కొక్కరిగా ప్రవేశించడం, వారంతా చాటుగా మొబైల్‌లో వీడియోలు తీయడం, హీరోను ఆటపట్టించడం వంటి రొమాంటిక్ సన్నివేశాల మధ్య ఈ పాట సాగుతుంది. మెలోడీకి తోడు స్టైలిష్ విజువల్స్, ప్రభుదేవా ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్‌గా మారాయి. ఇప్పటికే ఈ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్ యువతలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రెజెంటేషన్‌లో ఉన్న క్లాస్ టచ్, సంగీతంలో ఉన్న మోడర్న్ బీట్‌లు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. అయితే అనసూయ భరద్వాజ్ ఇలాంటి సాంగ్‌లో నటించడం కొంతమందిని ఆశ్చర్యపరిచింది. ఆమె ఓ తాంత్రికురాలి పాత్రలో కనిపించబోతున్నారని, ఆ రోల్ హర్రర్%-%రోమాన్స్ మిక్స్‌గా ఉంటుందని సమాచారం. అయినా, నెటిజన్లు "ఇలాంటి పాత్రలో అనసూయ ఎందుకు నటించింది?" అంటూ సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది ఆమెపై వ్యంగ్యంగా ట్వీట్లు చేస్తుండగా, మరికొందరు మాత్రం ఆమె కొత్త ప్రయోగాన్ని మెచ్చుకుంటున్నారు. ఏదేమైనా, "సాసా సాసా" పాటతో ఈ సినిమా మీద మళ్లీ చర్చ మొదలైంది.వినూ వెంకటేష్ దర్శకత్వంలో రూపొందిన 'వోల్ఫ్' చిత్రం ప్రభుదేవా కెరీర్‌లో 60వ సినిమాగా నిలవబోతోంది. సందేశ్ నాగరాజు, సందేశ్ ఎన్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం త్వరలోనే తమిళంతో పాటు తెలుగు మరియు ఇతర భాషల్లో విడుదల కానుంది.

# ఏకే 64లో లారెన్స్, విజయ్ సేతుపతి?



తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ నటిస్తున్న తాజా యాక్షన్ చిత్రం 'ఏకే 64' గురించి మరో కీలక అప్డేట్ బయటకు వచ్చింది. ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్నఈ పాన్ ఇండియా భారీ ప్రాజెక్ట్ కోసం గణనీయమైన బడ్జెట్‌ను కేటాయించినట్టు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో అజిత్‌తో పాటు మరో ఇద్దరు స్టార్ హీరోలు కూడా కీలక పాత్రల్లో నటించబోతున్నారు.వారు విజయ్ సేతుపతి,రాఘవ లారెన్స్. అయితే వీరిద్దరూ ప్రతినాయకులుగా నటిస్తున్నారా? లేక అజిత్‌కు అండగా నిలిచే శక్తివంతమైన పాత్రల్లో వస్తారా?అన్నది చిత్రయూనిట్ ఇంకా వెల్లడించలేదు. కానీ ఇండస్ట్రీ వర్గాల మాటల ప్రకారం, వీరి రోల్స్ మల్టీ-డైమెన్షనల్‌గా ఉండనున్నాయని,కేవలం ప్రతినాయక పాత్రలుగా మాత్రమే కాకుండా కథలో ప్రధాన మలుపులకు కారణమవుతారని సమాచారం. ఇటీవల 'వాలిమై', 'వీర్‌మా', 'తునివు', 'గుడ్ బ్యాడ్ అగ్లీ' వంటి సినిమాలతో వరుస హిట్లు అందుకున్న అజిత్ ఈసారి మరింత స్టైలిష్, మాస్, అలాగే ఎమోషన్ కలగలిపిన పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను ఎంచుకున్నారని తెలుస్తోంది. జనవరిలో ఈ సినిమా సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని అజిత్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ సినిమాకి దేశంలోనే అగ్రశ్రేణి టెక్నీషియన్లు, యాక్షన్ మాస్టర్లు, డీఓపీ లు కలిసి పనిచేస్తున్నట్టు సమాచారం. అలాగే ఈ ప్రాజెక్ట్ కోసం అజిత్ తన కెరీర్‌లోనే అత్యధిక పారితోషికం తీసుకుంటున్నారని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇక రాఘవ లారెన్స్ ప్రస్తుతం 'కాంచన 4' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. పూజా హెగ్డే, నోరా ఫతేహి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే పాజిటివ్ టాక్‌ను సంపాదించుకుంది. మరోవైపు విజయ్ సేతుపతి బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో వరుస సినిమాలతో శరవేగంగా దూసుకెళ్తున్నారు. 'ఏకే 64' లో అజిత్, విజయ్ సేతుపతి, రాఘవ లారెన్స్ ఒకే తెరపై కనిపిస్తే.. అది కేవలం కోలీవుడ్‌కే కాదు, పాన్ ఇండియా స్థాయిలోనే అత్యంత భారీ, క్రేజీ కాంబినేషన్ గా నిలుస్తుందని సినీ విశ్లేషకుల అభిప్రాయం.

# పవన్ కళ్యాణ్‌తో 'బ్రో 2'..

## పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నలే తరువాయి



పవన్ కళ్యాణ్, సాయి దుర్గ తేజ్ నటించిన 'బ్రో' సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించలేదు. అయినప్పటికీ, దర్శకుడు సముద్రఖని 'బ్రో 2' తీయడానికి సిద్ధంగా ఉన్నానని, పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే సినిమా పట్టాలెక్కుతుందని ప్రకటించారు. ఈ వార్త పవన్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. 'ఓజీ 2' వంటి భారీ ప్రాజెక్టులున్న నేపథ్యంలో 'బ్రో 2' అవసరమా అని చర్చలు మొదలయ్యాయి.పవన్ కళ్యాణ్, సాయి దుర్గ తేజ్ కాంబినేషన్‌లో వచ్చిన ఫాంటసీ కామెడీ సినిమా 'బ్రో'. ఇది మామా అల్లుళ్లు కలిసి నటించిన ఫస్ట్ మూవీ. 'వినోదయ సితం' అనే తమిళ సినిమాకి ఇది రీమేక్. మాతృకను డైరెక్ట్ చేసిన సముద్రఖని.. కొన్ని మార్పుల చేర్పులతో తెలుగులో తెరకెక్కించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దీనికి స్క్రీన్ ప్లే అందించారు. 2023 జులై నెలాఖరున రిలీజైన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర నిరాశ పరిచింది. పవర్ స్టార్ అభిమానులకు కూడా ఈ సినిమా నచ్చలేదు. అందుకే కలెక్షన్స్ రాలేదు. అయితే అలాంటి చిత్రానికి సీక్వెల్ చేయడానికి స్క్రిప్ట్ రెడీ అయింది.అవును.. మీరు విన్నది నిజమే. 'బ్రో 2' సినిమా చేయడానికి డైరెక్టర్ కమ్ యాక్టర్ సముద్రఖని సిద్ధంగా ఉన్నారు. తమిళంలో తీస్తారో లేదో తెలియదు కానీ.. తెలుగులో మాత్రం పవన్ కళ్యాణ్ తోనే ఈ సీక్వెల్ తీయాలని ఫిక్స్ అయిపోయారు. దీనికి కథ కూడా సిద్ధంగానే ఉంది. పవన్ ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, అప్పుడు సినిమాని పట్టాలెక్కించాలని చూస్తున్నారు. ఈ విషయాన్ని సముద్రఖని స్వయంగా మీడియా ముఖంగా వెల్లడించారు. 'బ్రో' మూవీకి సీక్వెల్ ఉంటుందని కన్ఫామ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రలు పోషించిన 'కాంత' సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా గురువారం హైదరాబాద్ లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. దీనికి దుల్కర్, రానా, భాగ్యశ్రీ లతో పాటు సముద్రఖని కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'బ్రో 2' మూవీ ప్రస్తావన వచ్చింది. దీనిపై సముద్రఖని స్పందిస్తూ.. "బ్రో 2' స్క్రిప్ట్ రెడీగా ఉంది. అన్నగారు సిగ్నల్ ఇస్తే టేకాఫ్ అవుతుంది" అని అన్నారు.బ్రో 2' సినిమా స్క్రిప్ట్ రెడీ అని సముద్రఖని ప్రకటించడంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అంతా ఒక్కసారిగా సర్‌ప్రైజ్ అయ్యారు. ఒకింత షాక్ అయ్యారని చెప్పాలి. ఎందుకంటే ఇది వారు ఊహించని అప్డేట్. 'బ్రో' కమర్షియల్ గా పెద్దగా వర్కౌట్ కాలేదన్నది ఓపెన్ సీక్రెట్. ఏదో పవర్ స్టార్ ఇమేజ్, స్టార్ డమ్ కారణంగా మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. కానీ కంటెంట్ పరంగా చూసుకుంటే మాత్రం సాధారణ ప్రేక్షకులతో పాటుగా అభిమానులని కూడా అంతగా మెప్పించలేకపోయింది.



# తారక్ లో మార్పు సినిమా కోసమేనా?

గతకొన్ని రోజులుగా టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ అభిమానులు సోషల్ మీడియాలో చర్చల్లో మునిగిపోయారు. దానికి ప్రధాన కారణం ఆయన కొత్త లుక్! ఇటీవల తారక్ హాజరైన కొన్ని ఈవెంట్లలో ఆయన లుక్స్ వైరల్ అయ్యాయి. అందులో ఆయన చాలా సన్నగా కనిపించారు. దీనిని చూసి ఫ్యాన్స్? ఆశ్చర్యపోతూనే కొంత ఆందోళన కూడా వ్యక్తం చేశారు. చాలామంది సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో "ఎందుకు తారక్ ఇంత లీన్‌గా కనిపిస్తున్నారు?" "ఈ మార్పు సినిమా కోసమేనా?" అంటూ కామెంట్లు చేస్తున్నారు.ప్రస్తుతం తారక్ ప్రశాంత్?నీల్?తో ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం లుక్ మార్చుకుంటున్నారు. ఇందులో తారక్ లుక్‌పై ప్రశాంత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా అదిరే అప్డేట్ ఇచ్చారు. తారక్ లుక్?ను దగ్గరుండి డిజైన్ చేయించుకుంటున్నారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఇందులో ప్రశాంత్ పర్యవేక్షనలో డిజైనర్ తారక్ లుక్?ను ట్రిమ్ చేస్తున్నారు. అలాగే త్వరలోనే ఇంకో షెడ్యూల్ షురూ కానున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త పాత్రలో కనిపించనున్నారని సమాచారం. అతని స్టైలింగ్, బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ ఈ సినిమాకే పరిమితమని టీమ్ చెబుతోంది. అభిమానులు కూడా ఇప్పుడు ఈ కొత్త లుక్ వెనక దాగి ఉన్న సర్‌ప్రైజ్ ఏమిటో తెలుసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.